## శ్రీసుధామయి

# మాయాద్వీపం



# మాయాద్వీపం

by
Sreesudhamayi

Website : www.manrobo.com

Price : Rs 60/-

First Edition : March 2019

Cover Page Concept
MANROBO CREATIONS

Cover Page
SRIKANTH

Copies available at
kinige.com
manrobocrations@gmail.com
www.manrobo.com

# మాయాద్వీపం




అది నైమిశారణ్యంలోని ఒక అటవీ ప్రాంతం. ఆ ప్రాంతంలో ఒక ఎత్తయిన కొండప్రదేశం. ఆ ప్రదేశం చుట్టూ ఫలవృక్షాదులు అనేకం విస్తరించి ఉన్నాయి. అనేక రకాలైన పక్షులు సాధుజంతువులు ఆ ప్రాంతంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాయి.

ఆ ప్రదేశానికి కొద్ది దూరంలో  పారుతున్న సెలయేరు. ఆ సెలయేటి వద్ద దాహం తీర్చుకుంటున్న జింకలు ఏనుగులు కుందేళ్లు ఇతర వన్యమృగాలన్నీ ఎవరి కోసమే వేచి ఉన్నట్టు సెలయేటికి ఒక పక్కగా ఆగిపోయాయి.

*అంతలో ఆ సెలయేటి కి ఆవలి వైపునుండి సంధ్యావందనం ముగించుకుని బయటకొచ్చిన మహాసిద్ధుడు మణికందరుడు అక్కడున్న అన్ని జంతువులను చూసి చిరునవ్వు నవ్వాడు.*
*మణికందరుడిని చూడగానే జింకలు చెంగుచెంగున గంతులు వేశాయి.*
*చెట్టు మీద కోయిలలు కమ్మటిస్వరాలతో కూజితాలు పాడాయి.*
*నెమళ్లు పురి విప్పి నాట్యమాడాయి. ఏనుగులు తొండాలెత్తి ఘీంకరిస్తూ సిద్ధుడి ముందు మోకరిల్లాయి.*
*పక్షులు కిలకిలరావాలతో తమ మోదాన్ని ప్రకటించాయి.*

వాటన్నిటినీ ఆశీర్వదిస్తూ ముందుకు సాగాలనుకున్న మణికందరుడికి ఒక ఏనుగు అడ్డంగా నిలబడింది. తనను ముందుకు కదలనివ్వకుండా అడ్డుకున్న ఏనుగును చూసి చిరునవ్వు నవ్విన మణికందరుడిని చూసిన ఏనుగు తన ముందుకాళ్లతో మోకరిల్లి తన తొండంతో మణికందరుడిని ఎత్తి తన మీద కూర్చుండబెట్టుకుని మెల్లిగా ముందుకు సాగడం మొదలుపెట్టింది. ఆ ఏనుగు వెనుక మిగిలిన జంతుజాలం అంతా కోలాహలంగా బయలుదేరింది.
మణికందరుడిని తనపై మోస్తూ మంద్రంగా సాగుతున్న ఏనుగు ఉన్నట్టుండి అక్కడే ఆగిపోయి భయంతో ఘీంకారం చేయసాగింది.
అది చూసిన మణికందరుడు చాలా రోజుల తర్వాత తాను గుహనుండి బయటకు వచ్చి సెలయేటి వద్దకు వెళ్లడం మహామాంత్రికుడైన మాయాక్షుడికి తెలిసిపోయిందని అందుకే గాలితో పాటు కలిసిపోయి తనను వెంబడిస్తున్నాడని అర్థమైంది. వెంటనే తన కమండలంలోని

నీటిని చేతిలోకి తీసుకుని అభిమంత్రించి తన వెనక నడుస్తున్న మూగజీవాలైన వన్యప్రాణుల మీద చల్లాడు. వెంటనే ఆ జంతుజాలమంతా మణికందరుడి చుట్టూ చేరి కవచంలా ఏర్పడ్డాయి. అంతలో అక్కడికి గాలి రూపంలో చేరుకున్న మాయాక్షుడు గాలిని బలంగా ఊదసాగాడు. ఆ గాలుల ధాటికి అక్కడున్న చిన్న చిన్న వృక్షాలు నేలకూలిపోసాగాయి. ఆ ప్రదేశమంతా మాయాక్షుడు తన నోటితో ఊదుతున్న గాలుల ధాటికి కంపించడం మొదలైంది. గాలుల తీవ్రత మరింతగా పెరిగి ఈదురుగాలులు మొదలయ్యాయి. వాటి ధాటికి పెద్ద వృక్షాలు కంపించడం మొదలుపెట్టాయి. ఆ ప్రదేశమంతా కొట్టుకుపోతున్న వృక్షశాఖలతో కొమ్మలతో నిండి ఉంది. కొండరాళ్లు బండరాళ్లు శిలలు స్థానభ్రంశం చెందడం మొదలైంది. ఫలవృక్షాలు నేలరాలిపోయాయి. ఆహ్లాదకరమైన ప్రకృతి విషాదకరమైన వికృతిగా మారసాగింది. భీకరమైన సుడిగాలులు జడిగాలుల ధాటికి మహామహావృక్షాలు గాలిలో కొట్టుకుపోసాగాయి. అంత భీకరమైన ప్రకృతి విలయంలో....

మహాసిద్ధుడు మణికందరుడు కమండలంలోని నీటిని చల్లిన జంతుజాలం మణికందరుడి చుట్టూ కవచంలా చెక్కుచెదరకుండా అలాగే నిలబడి ఉన్నాయి. ఆ సుడిగాలులు జడిగాలులు వాటిని ఇసుమంతైనా కదల్చలేకపోయాయి. వాటి మధ్యలో కనులు మూసుకుని తపస్సమాధిలో మునిగి ఉన్న మణికందరుడు కళ్లు తెరిచాడు. కమండలం చేతిలోకి తీసుకుని తన అరచేతి గుండా సప్తవర్ణాల రూపంలో ఉన్న శక్తులను కమండలంలోకి

ధారపోయసాగాడు. అన్ని శక్తులను కమండలంలోకి ధారపోయగానే కమండలం ఒక్కసారిగా పుత్తడివర్ణంలోకి మారిపోయింది.

.. మణికందరుడు కమండలంలోకి తన శక్తులను ధారపోస్తున్న సమయంలో గాలి రూపంలో ఉన్న మాయాక్షుడు ఎలాగైనా కమండలాన్ని తాకాలని విశ్వప్రయత్నం చేయసాగాడు. కానీ మణికందరుడి చుట్టూ గాలి కూడా చొరబడలేనంత కట్టుదిట్టమైన కవచంలా జంతుజాలం ఉంది. అది చూసిన మాయాక్షుడు ఆగ్రహంతో ఊగిపోవడం మొదలుపెట్టాడు.

కమండలం సప్తవర్ణాల దివ్యశక్తులతో  పుత్తడివర్ణంలోకి మారగానే మణికందరుడు పైకి లేచాడు. జంతువులన్నీ పక్కకు తప్పుకున్నాయి. అందుకోసమే ఎదురు చూస్తున్న మాయాక్షుడు గాలి రూపాన్ని వదిలి తన అసలు రూపంలోకి మారిపోయాడు. మణికందరుడిని పట్టి బంధించాలని ముందుకు వచ్చాడు.

మాయాక్షుడి కదలికలను గమనిస్తున్న మణికందరుడు తన చేతిలోని దివ్యశక్తుల కమండలాన్ని అల్లంతదూరానికి గిరవాటు వేశాడు. అది చూసిన మాయాక్షుడు ఆ కమండలం కోసం ఆ ప్రదేశానికి వెళ్లసాగాడు.

కమండలం పడిన ప్రదేశం ఒక కందకంలా మారిపోయి ఆ కందకంలో కమండలం ఉండిపోయింది.

కమండలం పడిన ప్రదేశంలో పెద్ద కందకం ఏర్పడగానే ఆగ్రహావేశాలతో ఊగిపోతూ మాయాక్షుడు మణికంధరుడిని బందించాలని ముందుకు దూకాడు . అది చూసిన మణికంధరుడు మెరుపువేగంతో కదిలి తన

చేతిలో ఉన్న రుద్రాక్షమాలను ఆ కందకం వైపు విసిరేసి అంతే వేగంతో దండంతో నేలమీద బలంగా కొట్టాడు .

వెంటనే మణికంధరుడు నిలబడ్డచోట చుట్టూ అగ్నివలయం ఏర్పడింది . అంతలో అక్కడికి చేరుకున్న మాయాక్షుడు ఆ వలయాన్ని సమీపించాడు రెప్పపాటు కాలంలో ఆ అగ్నివలయం మాయాక్షుడిని అల్లంత దూరానికి విసిరేసింది . మరల అగ్నివలయాన్ని సమీపిస్తున్న మాయాక్షుడికి ఒక దృశ్యం గోచరించి స్థాణువై అలాగే నిలబడిపోయాడు .

అగ్నివలయంలోపల ఉన్న మణికందరుడు ఒక పెద్ద వెలుగులా మారిపోయాడు. ఆ వెలుగు కమండలం పడిన కందకం వైపు పయనించి ఆ కందకాన్ని ఆవరించింది. మణికందరుడు విసిరేసిన రుద్రాక్షమాల నూట ఎనిమిది చక్రాలుగా మారి ఆ కందకం మీదుగా తిరగడం మొదలు పెట్టాయి. అంతలో అక్కడికి ప్రవేశించిన మాయాక్షుడు ఆ కందకం దగ్గరికి వెళ్లేంతలో ...

" మాయాక్షా అక్కడే ఆగిపో .నీ మంత్రశక్తి కానీ ఎలాంటి మాయలు కానీ ఆ కమండలాన్ని దక్కించుకోలేవు. ఎలాంటి దుష్ట  శక్తులు కూడా మణికందరుడి మహిమాన్వితమైన శక్తులను తాకలేవు. మణికందరుడి గురువైన గందర్వసిద్ధుడి వరప్రభావం చేత జన్మించిన మహావీరుడు మాత్రమే ఆ కమండలాన్ని సాధించగలడు . ఆ కందకం మీద తిరిగే చక్రాలు తమ వద్దకు వచ్చిన ఏ వస్తువునైనా సరే ఖండించి వేస్తాయి " అని వినిపించింది అసురవాణి

ఆ మాటలు విన్న మాయాక్షుడు అక్కడే ఆగిపోయి ఏదో మంత్రించి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Maya+Dweepam**

* * *